**Volume 12, Issue 11(1), November 2023**

# International Journal of Multidisciplinary Educational Research

Editor in Chief
**Dr.K.Victor Babu**

Special Issue of Conference
**Volume 12, Issue 11(1), November 2023**

**Published by**
Sucharitha Publications
48-12-3/7, Flat No: 302, Alekya Residency
Srinagar, Visakhapatnam – 530 016
Andhra Pradesh – India
Email: victorphilosophy@gmail.com
Website: www.ijmer.in



Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.11.1-78
www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:11(1), November: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd November 2023
Publication Date:15th November 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf


| | | | |
|---|---|---|---|
| 49. | **Empowering Women: Breaking Barriers and Building a Better World** - N. HEMA SUNDARI, K. VIJAYA BHARATHI | | 226 |
| 50. | దిగంబర కవిత్వం ఆది నుండి అనంతం దాకా | – రామకృష్ణ ఇరుకుల్ల | 229 |
| 51. | తాలాంకతనూజ విరహవేదనము | – డా. జింకా లక్ష్మీనారాయణ | 237 |
| 52. | పైడిమడుగు జానపదుల గ్రామదేవతలు – వైశిష్ట్యము | – జాగర్ల మహేందర్ | 244 |
| 53. | పల్లిపట్టు నాగరాజు గారి వచన సాహిత్యానుశీలన | – కె. అమృతజ్యోత్స్న | 253 |
| 54. | శివారెడ్డి గగనమంత తలతో … కవిత్వం – విశ్లేషణ | – కె. దిలీప్ | 260 |
| 55. | దళిత సాహిత్యానికి వేగుచుక్క జాషువా | – కోష్టు గోవిందరావు | 264 |
| 56. | రాయలసీమ కథలు – విద్యావ్యవస్థ చిత్రణ | – కె. నాగరాజు | 270 |
| 57. | దేశం పిలుస్తోంది – కవితా వైశిష్ట్యం పరిశీలన | – కేశనపల్లి సోమరాజు | 274 |
| 58. | చిలుకూరి దేవపుత్ర కథలు – దళిత ప్రస్తావన | – మోపూరు భైరవేశ్వర | 280 |
| 59. | పల్లేటి లక్ష్మీ కులశేఖర్ పౌరాణిక నాటకాలు – విశ్లేషణ | – ఎమ్. జయరాజు | 283 |
| 60. | తెలుగు గజల్ సాహిత్యంలో సినారె కలం | – ఎస్. హెచ్. భానుశ్రీ | 287 |
| 61. | దళిత సాహిత్యంలో సంఘ సంస్కరణ కవిత్వం | – నెల్లి సంతోష్‌కుమార్ | 291 |
| 62. | ఆధునిక సాహిత్యంలో పెనుగాలి – దిగంబర కవిత్వం | – నోసిన వెంకటేశ్వర్లు | 296 |
| 63. | పులిజూదం నాటికలోని పాత్రల పరిశీలన | – ఓబిలి వెంకటయ్య | 301 |
| 64. | దుర్ల – ఆదివాసీల ఆత్మగాన కవిత్వం | – ఉషారాణి పిల్లి | 304 |
| 65. | సాహిత్యం – సమాలోచన | – వై. బుజ్జి | 308 |
| 66. | అభ్యుదయ కవిత్వము – భావ వైవిధ్యము | – పి. కుసుమ కామేశ్వరి | 311 |
| 67. | పాఠం పాటైతే… అది డా. సినారె | – మృదుల. పి | 314 |
| 68. | పులికంటి దళిత కథలు – విశ్లేషణ | – పి. వెంకటేష్ | 317 |
| 69. | కవిజ్యోతి బడుగువారి కవిత్వము – పరిశీలన | – మానవతాకవి రుద్రపాక జితేంద్రకుమార్ | 322 |
| 70. | బాల సాహిత్యం – సామాజిక చైతన్యం | – షాహుకారు లలిత | 325 |
| 71. | తెలుగు సాహిత్యం – జాషువా ఖండకావ్యాలు | – వంకం భాస్కర్ | 327 |
| 72. | వాడ్రేవు వీరలక్ష్మీ దేవి 'వెల్లువ' – నవలలో ప్రధానాంగాల పరిశీలన | – హిమబిందు వేదుల | 333 |
| 73. | తెలుగు కథలు – స్త్రీ పాత్ర చిత్రణ | – డా. వేసిపోగుల వెంకటేశ్వర్లు | 337 |
| 74. | ప్రాచ్య పరిశోధన సంస్థ పునర్ముద్రిత గ్రంథాల్లోని పురాణాలు | – వడ్లమూడి యోగీశ్వర రావు | 340 |
| 75. | సినారె సాహిత్యం – ఒక పరిశీలన | – డా. బి.వి.అనంత రాము | 347 |
| 76. | దిగంబర సాహిత్యంలో సామాజిక స్పృహ | – డా. ఉడాలి విష్ణుప్రియ | 350 |
| 77. | **Shatakasahityam** | - Y. Naga Shilpa Devi, A. Sireesha | 355 |
| 78. | ఇనాక్‌గారి అనంత జీవనం నవల– యద్దీరప్ప పాత్ర వైవిధ్యం | – డా.పల్లా కృష్ణ, డా. ఎం. లక్ష్మయ్య, | 357 |

Cover Page
DOI: http://ijmer.in.doi./2023/12.11.1-78
www.ijmer.in
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:11(1), November: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd November 2023
Publication Date:15th November 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

# ఇనాక్‌గారి అనంత జీవనం నవల- యెద్దీరప్ప పాత్ర వైవిధ్యం

**డా.పల్లా కృష్ణ, వైస్ ప్రిన్సిపాల్, తెలుగు ఉపన్యాసకులు,,**

**డా. ఎం. లక్ష్మయ్య, తెలుగు ఉపన్యాసకులు,**
సియస్‌యస్ఆర్ & యస్ఆర్ఆర్యమ్ డిగ్రీ మరియు పిజి కళాశాల,

కమలాపురం, కడపజిల్లా.

ఆధునిక తెలుగు సాహిత్యాన్ని పరిపుష్టం చేసిన సాహితీ మూర్తులలో ఆచార్య 'కొలకలూరి ఇనాక్'గారు తలమానికం వంటి వారు. కవిత్వం, కథ, నవల, నాటకం, విమర్శ వంటి ప్రక్రియలలో వీరి రచనా దృక్పథం అమోఘం. కవిగా, కథకుడుగా, నవలాకారుడుగా, నాటక రచయితగా, విమర్శకుడుగా మరియు విద్యావేత్తగా 'కొలకలూరి ఇనాక్'గారు మంచి గుర్తింపు పొందారు. గొప్ప పరిశోధకులు, సహృదయులు అయిన ఆచార్య కొలకలూరి ఇనాక్ గారు గుంటూరు జిల్లా వేజండ్ల గ్రామ నివాసి. 1939లో శ్రీమతి విశ్రాంతమ్మ, శ్రీరామయ్య దంపతులకు జన్మించారు. 42 సంవత్సరాల పఠన, పాఠన, పరిశోధన పరిపాలనానుభవం పోందారు. తెలుగు సాహిత్యంలో బహుముఖ ప్రజ్ఞాపాటవాలు గల పండితులుగా కీర్తి గడించారు. ఆశాజ్యోతి, షరామామూలే, కులం ధనం వంటి కవితా సంపుటాలు, సమత, అనాథ, సౌందర్యవతి, సౌభాగ్యవతి, సర్కార్ గడ్డి, అనంత జీవనం రెండు కళ్ళు మూడు కాళ్ళు వంటి నవలలు, దృష్టి, జ్యోతి, సాక్షి నాటకాలు. అభ్యుదయం, అమ్మ నాటికల వంటి సంపుటాలు రాశారు. వీరి కవితలు, కథలు, మునివాహనుడు, రచనలు ఆంగ్ల, కన్నడ, తమిళ, హింది భాషలలోకి అనువాదమయ్యాయి. వీరి పర్యవేక్షణలో ఎంతో మంది పి.హెచ్.డిలు, ఎం.ఫిల్. డిగ్రీలు చేశారు. వివిధ విశ్వవిద్యాలయాల్లో వీరి రచనలపై చాలా మంచి పరిశోధనలు వెలువడ్డాయి.

**రాయలసీమ నేపథ్యం :** చారిత్రక కాలంనాటి రాయలసీమకు, వర్తమాన రాయలసీమకు అభివృద్ధి విషయంలో పెద్దతేడా కనిపించదు. దాదాపు రాయలసీమ భౌగోళిక సాంస్కృతిక నేపథ్యం అంతా ఒకే విధంగా ఉంటుంది. ఇక్కడి ప్రజల జీవనవిధానం ఒక విషాద దృశ్య కావ్యంగా కళ్ళముందు కదలాడుతుంది. శతాబ్దాలుగా కరువు కాటకాలు కాపురం పెట్టిన రాయలసీమ కన్నీటికథ కొత్తది కాదు. శ్రీకాళహస్తి మాహాత్మ్యంలోని నక్కీరునికథలో–

"గునుకు లూదర్లు, బరపటల్, గోళ్లగోందు
లల్లి బియ్యంబు, వెదురుబియ్యంబు, గొట్టె
చెట్లు, నింజెట్లు, తుంగముస్తియలు, నీఁత
గుంజు, మొదలుగఁ దిన దొరకొనియె జనము"
"తోలును నెమ్ములున్మిగిలి, త్రోసినఁ దొంబది చోట్లఁ గూలువా
రాలుని బిడ్డలన్విడిచి యాఁకటి చిచ్చున వెచ్చ పోవవా,

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:11(1), November: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd November 2023
Publication Date:15th November 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf
DOI: http://ijmer.in.doi./2023/12.11.1-78
www.ijmer.in

రేలిక బంటువాసి యొకయించుక లేక కృశించు వారు నై
తూలె జనంబు, మీన శనిదోషము దాఁకి నిరస్తసస్యమై"
"నవయుచు నుండియు, నొక్కక
దివసంబున నశన మబ్బందిని, దగమిగులన్
భువినొరగి, లేవనోపక
శివ శివ! జనకోటి విడుచు జీవానిలముల్"

ఒకటీ అరా చెట్టూ – చేమా, ఒట్టి రాళ్ళూ, గుట్టలూ, బోడి కొండలూ, ఎడారిలా విస్తరించిన నేల, ఆ నేలనూ, ఊరిని నమ్ముకొన్న బక్కచిక్కిన జనం, ఇళ్ళువాకిలితో, గొడ్డుగోదా, పొలంపుట్రా వదలి ప్రజల వలసలూ, పశువులు కటిక అంగళ్ళకూ గుక్కెడు మంచినీటికోసం గంటల తరబడి నిరీక్షణ – ఇది రాయలసీమ పరిస్థితి. మూడువందల యేళ్ళనాడే తేటతెలుగు పద్యాలలో, ఆటవెలది ఛందస్సులో కులవ్యవస్థను, మూఢవిశ్వాసాల్ని, ఛాందసాల, మతాడంబరాల్ని నిరసించిన కవి వేమన. ఈయన భావ విప్లవకారుడు. "ఉర్వివారికెల్ల ఒక్క కంచము పెట్టి, పొత్తు గడిపిన విశ్వకవి." ఇంతటి మహాకవి సంచరించిన పవిత్రమైన నేల ఇది. కుల మత భేదాలను ఈసడించి, పతనమైన సాంస్కృతికమైన విలువల్ని గుర్తుచేసి, తన తత్త్వాలలో లోక కాలజ్ఞానాల్ని పామర జనంలో ప్రచారం చేసిన పోతులూరి వీరబ్రహ్మం పుట్టి పెరిగిన సీమ ఇది.

కేవలం కొందరు స్వార్థపరుల వల్ల తుపాకుల, బాంబుల మోతలతో దద్దరిల్లుతూ రక్తపాతం, మారణహోమం సృష్టించే రాక్షస రాజకీయాలు రాజ్యంచేస్తూ పాలకుల మృత్యుక్రీడలో యువకులు, సామాన్యులు బలిపశువులై దౌర్జన్యం, హింస, హత్యాకాండలతో తల్లడిల్లిన సీమ ఇది. కొద్ది మంది ముఠా నాయకుల, హత్యారాజకీయాల కారణంగా త్యాగం, ఆదరణ, దాతృత్వం, శాంతి ప్రియత్వం, కష్టించే స్వభావంగల రాయలసీమ ప్రజలు ఈనాడు సమాజం దృష్టిలో రక్తపిపాసువులుగా, హంతకులుగా కన్పించడం వుంది.

విద్యావంతులకు సీమ ప్రజల కడగండ్లు, కన్నీటి బ్రతుకుల గురించి ఆలోచించే తీరిక లేక సామాజిక బాధ్యత లుప్తమై పోయింది. ప్రకృతి శాపానికి, పాలకుల పాపాలకు, తరతరాలుగా బలై తాము నిల్చిన ఈ నేల కాలిపోతున్నా, జనం మాడిపోతున్నా, ఆరని అగ్నిగుండమై మండిపోతున్నా, మానవత్వపు విలువలు కాలరాయబడుతున్నా మేధావులు స్పందించుటలేదు.

ఈ ప్రపంచంలో, ఈ దేశంలో, ఈ సమాజంలో రాయలసీమ ఎందుకు వెలివేయబడింది? ఇందుకు మూలాలెక్కడ? పరిష్కారాలేమిటి? సాహిత్యం ఈ వెనుకుబాటుతనాన్ని ఎలా విశ్లేషిస్తున్నది? ఎలా పరిష్కారాలు చూపుతున్నది? ఆలోచించాల్సి ఉంది.

ఈ దృక్కోణంతో సాహిత్యం ద్వారా తమ అమూల్యమైన జీవితానుభవాలను రంగరించి, వినూత్నమైన రచనా విధానంతో, అద్భుతమైన వర్ణనా శైలితో రాయలసీమ పరిస్థితులను, ప్రజలు అనుభవిస్తున్న దుర్భరమైన జీవితాలను, కష్టాలను, కన్నీళ్ళను ముఖ్యంగా రాయలసీమ అసలు స్వరూపాన్ని సమాజానికి కళ్ళకు కట్టినట్లు చూపించారు

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:11(1), November: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd November 2023
Publication Date:15th November 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf
Cover Page
DOI: http://ijmer.in.doi./2023/12.11.1-78
www.ijmer.in

మరియు తమదైన ముద్ర వేశారు ఆచార్య కొలకలూరి ఇనాక్ గారు.

**అనంత జీవనం – నేపథ్యం :**

అనంత జీవనం గురించి చెప్పాలంటే కొలకలూరి ఇనాక్ గారి మాటల్లో సంక్షిప్తంగా –

"అనంత జీవనమంటే,

అనంతపురం జీవితమనీ,

నిరంతరంగా బ్రతుకు యాత్ర అనీ,"

"వర్షాలు లేక, పంటలు పండక, కుమిలిపోయే మనుషులు,"

"జీవన చదరంగంలో పావుగా మారే బ్రతుకులు," అని చెప్పవచ్చు. రాయలసీమ అనగానే ఎక్కువగా అనిపించేది, కనిపించేది, గుర్తుకు వచ్చేది కరువు. ఇదే సీమవాసుల బ్రతుకు చిత్రమంతా ఆక్రమంచి ఉంటుంది. రాయలసీమ జన జీవితాన్ని చెప్పడమంటే కరువు జీవితాన్ని చిత్రించడమే. అనంత జీవనం నవలలో రచయిత నాటి పరిస్థితులను మనకు స్పష్టంగా తెలియజేస్తారు. అనంతపురం జిల్లాలో కురుస్తున్న వర్షం కారణంగా అక్కడి ప్రజలు ఎదుర్కొన్న సమస్యల సమాహారంగా, జీవన స్థితిగతులను తెలుపుతుంది ఈ 'అనంత జీవనం'. **యెద్దీరప్ప పాత్ర వైవిధ్యం :** అనంత జీవనం నవలలో గంగారెడ్డి, గోవిందరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, రాం.పి.రెడ్డి వంటి అగ్రవర్ణ పాత్రలతో పాటు సాదాసీదా జీవనం గడుపుతున్న అంకాలప్ప, సుబ్బారాయుడు, యెద్దీరప్ప, నాగన్న వంటి నిమ్నవర్ణ పాత్రలు మనకు దర్శనమిస్తాయి. ప్రతి పాత్రకు జీవం పోశారు రచయిత. ఇందులో యెద్దీరప్ప పాత్ర మనకు మామూలుగా సమాజంలో కనిపించే పాత్ర అయినా ఆ పాత్రను రచయిత మలచిన విధానం అద్భుతంగా కనిపిస్తుంది. బేలుదారు మేస్త్రీ అయిన "యెద్దీరప్పకు ఎనభయ్యేళ్ళుంటాయి. అయినా మాట ఖంగున మోగుతుంది. చిన్న శబ్దం కూడా వినబడుతుంది. కంటిచూపు తగ్గలేదు. కాళ్ళ నడక సజావుగా ఉంది. కీళ్ళ నొప్పులు లేవు. ఇప్పటికీ తిండి పుష్టి తగ్గలేదు. కాయపారు మనిషి కష్టజీవి. కండలు తిరిగిన శరీరం"తో ఆరోగ్యంగా ఉన్న గట్టి మనిషి. ఇతని దగ్గర పాతికమంది కట్టుబడి బేలుదార్లు, పదిమంది పనివాళ్ళు, నలబైమంది ఆడవాళ్ళు, మరో పాతిక మంది పిల్లలతో ఒకేసారి పదిళ్ళుదాకా కట్టించే పని చేయించే సామర్థ్యంగల నిండైన మనిషి. ఎంతో ఓర్పు నేర్పు గల్గినవాడు.

యెద్దీరప్పకు నాగలచ్చుమమ్మ అయిదో భార్య. వీరికి ఇద్దరు పిల్లలు. వర్షం కారణంగా వీళ్ళ ఇళ్ళు పడిపోవడం, జనం అర్థరాత్రి అయినా, వర్షం పడుతున్న ఆ ఇంటి చుట్టూ చేరడం, అతన్నీ, అతని చిన్న పెళ్ళాన్ని, ఇద్దరు పిల్లలను పక్కనే ఉన్న కలప పని చేసే ఖలందర్ ఇంట్లోకి చేర్చడం జరుగుతుంది. అంత రాతిరిలోనూ జనం యెద్దీరప్పకు సహాయం చేయడానికి వచ్చారంటే యెద్దీరప్పపై జనానికి ఉన్న అభిమానం ఎలాంటిదో తెలుస్తుంది. సమాజంలో మనుషులు కొందరు డబ్బుతోనే అన్నీ పొందవచ్చు అనుకుంటారు. మరికొందరు మనుషులు జనం మధ్యలో జీవిస్తూ, జనంతో జీవిస్తూ అందరిలో తానూ ఒక్కడిని అనుకుంటూ అందరి ఆదరాభిమానాలు పొందుతుంటారు. తమ చుట్టూ ఉన్న వారి బాగోగులు చూస్తుంటారు. మంచితనాన్ని, మానవత్వాన్ని పంచుతుంటారు. ఇలాంటి వ్యక్తిత్వం కలిగిన యెద్దీరప్పపై చాలా మందికి నమ్మకం, విశ్వాసం ఎక్కువ. యెద్దీరప్పకు ఒక పని అప్పజెప్పితే దాన్ని ఎంతో బాధ్యతగా చేయిస్తాడు.

Cover Page
DOI: http://ijmer.in.doi./2023/12.11.1-78
www.ijmer.in
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:11(1), November: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd November 2023
Publication Date:15th November 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

ఈ నమ్మకం, విశ్వాసం వల్లనే “ఇటుకతోలే ట్రాక్టర్ల వాళ్ళు, ఇసుక తోలే బళ్ళ వాళ్ళు, కంకర తోలించే మిషన్ల వాళ్ళు, తలుపులు కిటికీలు చేసే కార్పెంటర్లు, కరెంటుపని చేసే ఎలక్ట్రీషియన్లు, పునాదులు తవ్వేవాళ్ళు మాకేం పని, ఎప్పుడు పని అని యెద్దీరప్పను అడుగుతూ తిరుగుతూ, వస్తూ పోతూ ఉంటారు”. అక్కడి వాళ్ళు ఇంటి యజమానులతో కన్నా యెద్దీరప్పతోనే నేరుగా మాట్లాడి పనులు చేయించుకుంటారు అంటేనే అతనిపై గల నమ్మకం తెలుస్తుంది. అంతేగాదు అక్కడి ప్రజలు ‘యెద్దీరప్పకు ఇంటి పని అప్పగిస్తే తాము నిశ్చింతగా ఉండవచ్చును అని గట్టిగా నమ్ముతారు.’

‘యెద్దీరప్ప ఎవరినీ తిట్టడు, మాటతూలడు, కోపం తెచ్చుకోడు, పని సవరించినా సున్నితంగా చేస్తాడు’ అనడంలోనే యెద్దీరప్ప మంచి మనసున్న వ్యక్తిగా అక్కడి ప్రజలలో పేరు సంపాదించాడు. అతని దగ్గర పని చేస్తే సుఖశాంతులు ఉంటాయని పనివాళ్ళు కూడా నమ్ముతారు.

“అంత పనివాడికి మంచి వాడికి, తెలివి పరుడికి, నీతున్నవాడికి, నియమం ఉన్నవాడికి నిఖార్సయిన మనిషికి ఆడవాళ్ళ బలహీనత లేకపోతే బాగుండేది” అనే వాళ్ళు కొందరు ఉన్నా, ఉంటే మీకేం నష్టం అని ఎదురాడే వాళ్ళు తన జనంలో ఉన్నారు. సహజంగానే మనిషి మంచి తనాన్ని కూడా ఓర్చుకోలేని వాళ్ళు సమాజంలో మనకు ఎదురుపడుతుంటారు. ఎంత మంచి పని చేసినా, ఎన్ని గొప్ప పనులు చేసినా తప్పుబట్టే వాళ్ళకు ఏదో ఒక చిన్న తప్పు కనబడ్డా దాన్ని ప్రధానంగా చేసి మనిషి వ్యక్తిత్వాన్ని పూర్తిగా కూల్చేసేవాళ్ళు లేకపోలేదు. ఈ విషయంలో చంద్రున్నైనా, ఆ శ్రీరామచంద్రున్నైనా లోకులు వదలలేదు. అటువంటి వాళ్ళకు యెద్దీరప్ప ఎంత. అయినా ఇవన్నీ పట్టించుకోని యెద్దీరప్ప తాను కట్టించిన ఇల్లు ఎలా ఉన్నాయో చూస్తూ, అవసరమయిన ఏర్పాట్లు చేస్తూ, జాగ్రత్తలు ఇంటి యజమానులకు చెబుతుంటే వాళ్ళకెంతో సంతోషం కలిగించింది. అర్ధరాత్రి తమ ఇంటికి బేలుదారు మేస్త్రీ వచ్చి, అవసరాలు గుర్తించడం, వాళ్ళ ఆత్మీయత పొందటానికి కారణమైంది. ప్రతి మనిషి ఇలా తమ పని సక్రమంగా చేసుకుంటూ ఉంటే ఎంత బాగుంటుందనిపిస్తుంది.

జగమంతా కుటుంబం నాది అని బ్రతికే యెద్దీరప్ప వ్యక్తిగతంగా ఎవరికీ ఏ ద్రోహం చేయకపోయినా అతని పనితనంపై నిందవేసే పరిస్థితి ఏర్పడడం జరిగింది. అరవై అయిదేళ్ళుగా ఈ బేలుదారి పనిలో రాటుదేలిన యెద్దీరప్పకు ఎడతెరిపిలేని వర్షం కారణంగా, అయిదో భార్యకు కట్టించిన ఇంటి కారణంగా ‘మాదిగోడు మొగోడా, మొనగాడా! అయిదుగురు పెళ్ళాలా!’ అని, సొంత యిల్లే పడిపోయింది, ఇక మన యిల్లు ఏం గట్టించగలడని సందేహించి ఎవరెవరో తూలనాడే పని కూడా ఉండేది కాదు అంటారు కొందరు. అనంతపురంలో యాభై ఏళ్ళ నుంచి కట్టిన ఇళ్ళలో పదోవంతు యెద్దీరప్ప కట్టించినవే. మునుపు కట్టిన ఇళ్ళకుగాని, ఇపుడు కడుతున్న ఇళ్ళకుగానీ ఎడతెరిపిలేని వర్షం కారణంగా ఏ ప్రమాదం లేకపోవడం యెద్దీరప్పకు సంతోషం కల్గించే అంశం.

యెద్దీరప్ప తన గురించి ఎందరు ఏమనుకున్న పట్టించుకోని నైజం గలవాడు. ఎవరినీ నొప్పించని వాడు కావడం వల్ల అయిదో భార్యకు వంకలో ఇళ్ళు కట్టించడం ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా తప్పెనని తెలుసుకొని ఆమెకు మళ్ళీ ఇల్లు కట్టించి ఇస్తానని వాగ్దానం చేస్తాడు. అలాగే తను రోజు మాదిరిగానే వాన ముమ్మరంగా కురుస్తున్నా, అంతవానలోనూ ఎవురికి యేమవసరమో అని తన పని వాళ్ళను వెంటబెట్టుకొని సైకిల్‌పై తాను ఊరి మీదికి బయలుదేరడం విశేషం.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:11(1), November: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd November 2023
Publication Date:15th November 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf
Cover Page
DOI: http://ijmer.in.doi./2023/12.11.1-78
www.ijmer.in

ఈ విధంగా యెద్దీరప్ప పాత్ర చాలా వైవిధ్యభరితంగా మనల్ని ఆకర్షిస్తుంది. ఇలాంటి పాత్రలు సమాజంలో చాలా అరుదుగా మనకు కనిపిస్తుంటాయి కూడా. యెద్దీరప్ప పాత్రను రచయిత చాలా చక్కగా ఒద్దికగా మలచడంతో ఆ పాత్ర మనకు బాగా తెలిసిన పాత్రగా మన ముందు నిలుస్తుంది. 'అనంత జీవనం' నవలలో ప్రతి పాత్రకు రచయిత ఆచార్య కొలకలూరి ఇనాక్‌గారు తమ అనుభవసారంతో, అద్భుత రచనావైదుష్యంతో మంచి నవలను మనకందించారని చెప్పవచ్చు.

**ఆధార గ్రంథాలు :**

1. అనంత జీవనం – ఆచార్య కొలకలూరి ఇనాక్.

2. శ్రీకాళహస్తి మాహాత్మ్యం, తృతీయాశ్వాసము పుట–105, పద్యము సంఖ్య 151, 153, 154. కవి ధూర్జటి.

ఆం.ప్ర. సాహిత్య అకాడమి జులై 1968.